REGD. NO. A. 40 | విడి ప్రతి 0-3-0 | 8-8-58 శుక్రవారం

# జమీన్ రైతు

సంపుటి 30 ❋ మేనేజింగు ఎడిటరు : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ❋ సంచిక 32

### క్రమశిక్షణ చర్యలపట్ల అగ్రనాయకుల వైఖరిపైనే

## రాష్ట్రంలో కాంగ్రెస్ భవిష్యత్తు-- ★ ఇరువర్గాల ప్రతిష్ఠ ఆధారపడి వుంటవి

సంజీవరెడ్డిగారు నిష్కర్షగా మాట్లాడు తారని ప్రతీతి. నిష్కర్షగా, నిర్మొహమా టంగా మాట్లాడేవారు కొంతకటువుగా, పెడ సరంగా కనపడినప్పటికీ, వీరికి హృదయంలో ఒకమాట, పైకి మరొకమాటవుండదు. కాబట్టి వీరివల్ల ప్రమాదం ఉండదని సాధారణంగా భావిస్తారు. కాని ఇలా నిష్కర్షగా కుండ బ్రద్దలు కొట్టినట్లు మాట్లాడే స్వభావంకల వారిలో తెలివితక్కువవారికి తమకే "దౌర్బల్యం" ఉందని తెలుసుకొని జాగ్రత్తపడ్తారు. వారి సలు మాట్లాడకనే పోవచ్చు. లేదా కటూప టిగా మాట్లాడ్తారని తమకుగల ఖ్యాతితో పూర్తి ప్రయోజనం పొందుతూనే, ఇతర్లను తప్పుదారిపట్టించే మాటలను, సమయం, అవ సరాన్ని కనిపెట్టి చెప్పవచ్చును. ఈ రెండు సంవత్సరాలలో, ఎన్ని ఆవాంతరాలు వచ్చినా, ఏమంతహానిలేకుండానే పార్టీనాయ కుడుగా, ముఖ్యమంత్రిగా, సంజీవరెడ్డిగారు వుంటున్నారంటే, ఈ కళలో నైపుణ్యం సాధించడంకూడా ఒకమూలకారణమని చెప్ప వచ్చును.

కాంగ్రెసువాదులలో వ్యతిరేక వర్గానికి చెందినవారికేకాక ఇతర్లకుకూడా, సంజీవ రెడ్డిగారితో వ్యవహరించవలసి వచ్చినప్పుడు, ఇలాంటి అనుభవంకలిగింది. ఆయన్ను అడపా దడపా కలిసే పత్రికా విలేఖరులకుకూడా ఈసంగతి తెలిసిందే. ఎంతముఖ్యమైనప్రశ్న అయినప్పటికీ, ఆయనకిష్టంలేకపోతే సమా ధానంచెప్పరు. ఒకనిమిషం అటుఇటుచూసి మరొకప్రసక్తి తెస్తారు. ఒకొకప్పుడు ఎవరూ ప్రశ్నించకపోయినా, తనే ప్రస్తావన తెచ్చి ఏదో చెబుతారు.

ప్రకాశంగారికి చివరిరోజుల్లో సంజీవరెడ్డి గారు కవ్యారికం వహించారు. నిష్కర్షసంభా షణతో ప్రకాశంగారు చాలానష్టపడ్డారు. సంజీవరెడ్డిగారు ఆయన్నుంచి నేర్చుకున్న పాఠాల్లో ఇది ముఖ్యమైనదనుకుంటాను.

ముందు ఇద్దరు మంత్రులను తీసుకుంటా మనీ, స్త్రీలను తీసుకోకూడదని ఏమీలేదనీ చెప్పారు. కాంగ్రెసుహైకమాండుతో సంప్ర దించనిదే ఏమీచేయననికూడా అన్నారు. ఆగష్టు 15 తరువాత ఢిల్లీవెళ్తానని తెలియ జేశారు. 250 కి మించి వున్న కాంగ్రెసు శాసనసభ్యులలో ప్రతి రెండవవ్యక్తి తాను మంత్రినౌతానని ఆశిస్తున్న పరిస్థితిలో ఇలాంటి ప్రకటనల ప్రభావం ఎలావుంటుందో ఊహిం చడం కష్టంకాదు. అది ఇంతకూ ఈ ప్రకట నలకు గల ఆధారం ఎంతలోతైనదీ కాలం మాత్రమే నిర్ణయించగలదు. ఇంకా ఎంత మంది మంత్రులను తీసుకుంటానని ఇంతముం దుగా చెప్పిన పార్టీనాయకుడు ఆదివరకు ఎవరూ లేరేమో.

మొత్తంమీద సంజీవరెడ్డిగారు ఆగష్టు 15 అనంతరం ఢిల్లీవెళ్తున్నారు. అంతకుముందే ప్రదేశకాంగ్రెసు అధ్యక్షుడు వెళ్తున్నారు. డాక్టర్ చెన్నారెడ్డి, గోపాలరావు ఎక్బోటే, కాకాని వెంకటరత్నం ఢిల్లీవెళ్లి 4 నేడు తిరిగి వచ్చారు. మంత్రిపదవులసంగతి ఎలా వున్న ప్పటికీ, క్రమశిక్షణ చర్యలగురించి కాంగ్రెసు అధిష్ఠానవర్గం ఏవైఖరి అవలంబిస్తుందో చూడ వలసి వుంటుంది. దీనిపైనే రాష్ట్రంలో కాం గ్రెసు భవిష్యత్తు, రెండువర్గాల ప్రతిష్ఠ ఆధారపడి వుంటుందని చెప్పవచ్చును.

*

వెంకటేశ్వర విశ్వవిద్యాలయంవారు ముఖ్యమంత్రికి ఇచ్చిన డాక్టరేట్ పట్టంగూర్చి నెల్లూరుజిల్లామునసబ్ కోర్టులో వేయబడినదావా వార్తను ప్రకటించిన ఏకైకపత్రిక "జమీన్ రైతు" (స్థానికపత్రిక మరొకటికూడా యీ

వార్తను ప్రకటించింది—సం. జ. రై.) రాష్ట్ర ముఖ్యమంత్రికి సంబంధించి ఒక కేసు జరుగు తుంటే, దాన్ని ప్రకటించవలసిన ఆవశ్యకతను మద్రాసు, హైదరాబాదునుంచి వెలువడే మన దినపత్రికలు, వార్తాసంస్థలు, గుర్తించక పోవడం శోచనీయం. ఇంకా విచారణలో వున్నది కాబట్టి ఆ కేసునుగూర్చి వ్యాఖ్యా నించడం సముచితం కాదుకాబట్టి అసలుకేసు మంచిచెడ్డలు ఎలావున్నా, విచారణ వివరాలు ప్రజలకు తెలియడం అవసరం.

ఈ విధంగానే, ముఖ్యమంత్రి గతవారం రాయలసీమ పర్యటన సందర్భంలో పత్రికల కెక్కని వుదంతాలు ఎన్నోవున్నాయనీ తెలుస్తున్నాయి. కోయిలకుంట్ల, తిరుపతి, కోసిలి, ఎర్రగిరా స్థానాలలో ముఖ్యమంత్రి ఆగమన సందర్భంలో జరిగినవని నమ్మదగిన వ్యక్తులు చెబుతున్న దుర్ఘటనలు ఎవరికీ మర్యా దకరంగా లేవు. తిరుపతిలో, దేవస్థానకమిటీ కార్యనిర్వాహకాధికారి శ్రీ అన్నారావుపై కొందరు ఫిర్యాదులుచేస్తే ముఖ్యమంత్రికి చాలా ఆగ్రహం వచ్చిందనీ, దాని ఫలితంగా,

—తరువ 12 వ పేజీలో

### హైదరాబాద్ లేఖ

*** మా విలేకరి ***

### ఆంధ్రలో పేదవారికి భూమి పంపకం

ఆంధ్రరాష్ట్రంలో భూములులేని పేదవారికి 33 లక్షల ఎకరాలు ప్రభుత్వ బంజర్లను పంచుతారట.

ఒక ఎకరా మాగాణిగాని, 5 ఎక రాల మెట్టగాని లేనివారు భూమిలేని పేదవారుగా పరిగణింప బడుతారు. వారికిమాత్రమే ఆమాత్రం పరిమితిని మించకుండా భూములివ్వబడుత వట. ఇదివరలో 2½ ఎకరా మాగాణి గాని, 5 ఎకరాల మెట్టగాని తక్కువ వున్నవారు పేదవారుగా గుర్తింప బడేవారు.

సంఖ్యలో బహు స్వల్పంగావున్న రాజకీయబాధితుల సమస్యే యీనా టికి పరిష్కారం కాలేదు. ఇక యీ భూ పంపకం ఎంతమాత్రం విజ యవంతమౌతుందో చూడవలసి వున్నది.

### పశ్చిమ కృష్ణ కాంగ్రెస్ నిరాకరించింది!

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌సంఘం ఏర్పాటుజేసిన ఏకీకృత జిల్లా కాం గ్రెస్ అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారికి; పశ్చిమ కృష్ణ జిల్లాకాంగ్రెస్‌అధ్యక్షుడు శ్రీ కాకాని వెంకటరత్నంగారు రికార్డులు స్వా ధీనంచేయ నిరాకరించారట. తమ అప్పీలుపై హైకమాండు నిర్ణయం వచ్చేవరకు చార్జియివ్వనని కాకాని జవాబిచ్చారట.

ఆంధ్రలో కాంగ్రెస్ తిన్నగా 1952 పరిస్థితులదరికి చేరుతున్నది.


### అంతః పరిశుభ్రత ★ ఆరోగ్యమునకు మూలాధారము!

మీరు ప్రతిదినము రాత్రి కొలదిఆరోగ్యలేహ్యము సేవించిన ప్రొద్దునకే ఒక్కసారి సాఫీగా మలమును విసర్జింపజేయును. మలబద్ధకము, అతిఉష్ణము, పాలు మాలికను పోగొట్టి శరీరమునందు వుత్సాహమును కలుగజేయును. రక్తశుద్ధి, రక్తవృద్ధి పరచుచు మెదడును దేహమును బలపరచి ఆరోగ్యముగా నుంచును.

అజీర్ణము, ఆకలిమాంద్యము, కడుపునొప్పి, వుబ్బరము, పులితేపులు, వాత పైత్యము, కీళ్లనొప్పులు, మంటలు, తిమ్మెర్లు, నిద్రరాకుండుట ఇత్యాదులను పోగొట్టు టలో అమోఘమైన దివ్యౌషధము. మలబద్ధకమున్నవారు నిర్లక్ష్యముచేయక ఆరోగ్య లేహ్యమును సేవించి మలబద్ధకమును మాన్పవలెను. లేనియెడల అనేకమైన వ్యాధులు శరీరమునజేరి ఆరోగ్యమును పాడుజేయును. ఇది బిడ్డలు మొదలు వృద్ధులవరకు, గర్భిణీ స్త్రీలు సహితము వుపయోగించవచ్చును. పథ్యమేమియు లేదు.

## ఆరోగ్యలేహ్యము

(Regastered)

ప్రతియింట నుండదగిన సంజీవిని!

20 తులముల డబ్బీ 2-0-0 — శాంపిల్ డబ్బీ 0-6-0

☞ అన్ని మందుల షాపులలో దొరకును.

అడ్రసు:- ఖాదిలాల్ ఫార్మసి, సుబేదారుపేట- నెల్లూరు




# ● ఇరాక్, లెబనాన్లలో అమెరికాపప్పు వుడకలేదు!
# ● యుద్ధంవచ్చేవీల్లేదు; తగాదాపడకవీల్లేదు!!

అమెరికన్ సైనికదళాలు క్రొత్తవి కొన్ని దిగినవెందుకో? బహుశా, యివి పాతబాకలు క్రొత్త దళాలేమో? ఎట్లయినా, వాటినీ, వీటినీ, అన్నిటినీ మరలించక తప్పదు.

ఇంతకూ అమెరికన్ దళాలువచ్చి ఏంచేసి నట్లు? ఇరాక్‌లో ఏర్పడిన క్రొత్తప్రభుత్వా నికి మహోపకారంచేసినట్లు. ఇరాక్ మీద చేయిపడేనా, ఏమవుతుందో చూడండి అని బెదిరించిన నజర్ గాంభీర్యానికి అదిరి, దాని జోలికి ఎవ్వరూపోలేదు. జోర్డాన్, లెబ నాన్ ప్రభుత్వాలను కాపాడి, ఇరాక్‌లోని క్రొత్తప్రభుత్వానికి స్థిరపడే అవకాశ మిచ్చారు. దాని రొట్టె విరిగి నేతిలో పడింది. ఇంత శీఘ్రంగా అందరిచేత గుర్తింపబడిన విప్లవప్రభుత్వం లోకంలో ఇజ్రాయిల్ తప్ప మరొకటిలేదు. ఇంతేగాక, చివరకు అమెరికా ఇరాక్ ప్రభుత్వాన్ని గుర్తించింది!

అరబ్‌జాతీయావేశాన్ని గుర్తించి, ఇరాక్ లోని క్రొత్త ప్రభుత్వపు మైత్రిని గుర్తెరిగి అమెరికా ఇరాక్ పట్ల స్నేహంగా వుంటుం దట. లెబనాన్‌లో క్రొత్తప్రభుత్వం ఏర్పడి 'పచ్చజండా' చూపితే అమెరికన్ సేనలు తరలిపోగలవట.

అనగా, ఇరాక్‌లోనూ, లెబనాన్‌లోనూ అమెరికా పప్పు ఉడకలేదు. ఆ దేశాలలో స్వతంత్ర భావాలు గలవారు నడిపిన ఉద్య మాలు జయించినవి. ఆ దేశాల 'స్వతంత్ర' లేక 'తటస్థ' వైఖరిని అమెరికా గుర్తించక తప్పదంలేదు.

అరేబియా రాజ్యాల స్వతంత్ర లేక తటస్థ వైఖరిని అమెరికా లోగానే ఆమోదించి వుంటే, ఎంతో రభస తప్పిపోయివుండును. ఈ శీర్షికలోని వ్యాఖ్యానంలో ఎన్నోసార్లు ఈ విషయమే వాదింపబడినది.

ఇక అమెరికా సాధించవలసింది నజర్‌తో మైత్రి. బహుశ్య శీఘ్రం.

## శిఖరాగ్రాన

అగ్రరాజ్యాల ముఖ్యులకు మతిలో మతి లేదు. వారికి నిజంగా తగాదా పడడానికి విషయాలేమీ లేవు. ఉభయపక్షాలు తమ పిడి కిలిని సడలించి, ఎదటివారిని పైకి రానీయ వలెను.

తూర్పుయూరప్‌మీద రష్యా పెత్తనం ఘనీభవించి వుండకూడదని అమెరికా అభి లాష. ఆసియా-ఆఫ్రికాలలో అమెరికా పెత్తనం వ్యాపించకూడదని రష్యా అభిలాష.

ఈ ఉభయులు కొందరు మిత్రులతో, పైపైకి మరికొందరు తటస్థులతో కలిసి ఐక్య రాజ్యసమితి భద్రతామండలిలో కలిసినా, వేరుగా కలిసినా, కొంచెం త్యాగబుద్ధితో అగ్రరాజ్యాలు మెసిలితే తప్ప, చెప్పదగిన ప్రయోజనం ఏమీవుండదు.

రష్యా వైనాను వెళ్లి ఈ పందదిలో ఆమోదం తాగలించుకుని, బండిని కొంచెం వెనక్కు నెట్టి, అగ్రరాజ్యముఖ్యుల సమావే శమే కావలెనని అనడంలోని మర్మమేమి టిదో?

ఇదంతా తమాషా వ్యాపారం. యుద్ధం (ప్రపంచయుద్ధం) వచ్చే వీల్లేదు. కాని తగాదా పడకుండా వీలులేదు. అందువల్ల, ప్రపంచ యుద్ధం రాకుండా కాపాడుతూ, చిల్లర తగా దాలలో పడి అగ్రరాజ్యముఖ్యులు కొట్టు కుంటూ వుంటారు. ఈ చిల్లరతగాదాలు అక్క డప్పుడు, లెబనాన్‌లోవలె, లోకక్షోభను కలిగించేటట్లు గావచ్చును. అటువంటప్పుడు, ఏదోవిధాన అగ్రరాజ్యాలు తత్కాలంగా



బాలలలో సృజనాత్మకమైన శక్తి మూర్తీభవించి ఉంటుంది. ప్రతి శిశువు ఒక ప్రచ్ఛన్న కళా కారుడు అనికూడా చెప్ప వచ్చును. బాలలకు చదవను, వ్రాయను నేర్పడమే కాకుండా రామణీయకతను గుర్తించి దానిని సృష్టించగల్గిన శక్తి సామర్థ్యా లను వారి కలవడచేయాలి. ఇండియాలోను వెలుపలకూడా కళాబోధ ఈనాడు శిశువుల పాఠ్యప్రణాళికలో అంతర్భాగమైంది.

న్యూఢిల్లీలో ఇటీవల జరిగిన అంతర్జాతీయ శిశు కళా ప్రద ర్శనంలో ఒక రష్యా బాల కళాకారుని కృషిని ప్రశంసాపూర్వ కంగా పరికిస్తున్న బాలలను చిత్రంలో చూడవచ్చును.

# బకింగుహామ్ కాల్వఅభివృద్ధి పథకం తక్షణంఅమలుజరగాలె

## మైపాడులో జరిగిన ఆంధ్ర పడవ యజమానుల మహాసభలో ఉపన్యాసాలు: తీర్మానాలు

ఈ నెల 5 తేది సాయంత్రం మైపాడు రహదారి బంగళాలో ఆంధ్రపడవ యజమా నుల మహాసభను, పార్లమెంటు సభ్యులు శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారు ప్రారం భోత్సవంచేశారు. శ్రీ దువ్వూరు బలరామ రెడ్డిగారు సాటిసభాధ్యక్షత వహించారు. చినగంజాము నుండి శ్రీ హరికోట వరకుగల ప్రాంతంలోని 64 గ్రామాలనుండి బకింగ్ హామ్ కాల్వలో సరకులు రవణాచేసే పడవ యజమానులు సభలో పాల్గొన్నారు.

సభాధ్యక్షులు శ్రీ దువ్వూరు బలరామ రెడ్డిగారు బకింగ్‌హామ్ కాల్వ రవాణాలో పడవలవారు పడుతున్నకష్టాలను వివరించారు. బకింగ్‌హామ్‌కాల్వ మరమ్మతులు సరిగా జర గకపోవడంపట్ల తమ విచారాన్ని ప్రకటిం చారు. బకింగ్‌హామ్‌కాల్వ అభివృద్ధి పథ కాన్ని సత్వరం అమలుజరపాలనికోరారు. పడవయజమానుల సమస్యల పరిష్కారంకోసం శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారు కృషి చేయాలనికూడా కోరారు.

శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారు ఆంధ్ర పడవ యజమానుల సంఘానికి ప్రారం భోత్సవంచేస్తూ, మద్రాసు, ఆంధ్రరాష్ట్రాలు చేరైనతర్వాత, ఆంధ్రకుసంబంధించి క్రొత్త సంఘస్థాపన అవసరాన్ని వివరించారు. త్వ రగా సవరింపులు తెలుపుకోవడానికంటే, ఒకసంఘంగా ఏర్పడి కృషిచేయడం మంచి దన్నారు. బకింగ్‌హామ్‌కాల్వలో 1650 పడ వలు సరుకులను రవాణాచేస్తున్నవనీ, మన

—తరువాయి 10వ పేజీలో

సర్దుకుంటవి.

ఇదంతే కొంతకాలంవరకు.


## కాల్వలో కాల్వలు

క్షేరళ కాల్వల ఫలితంగా రేగిన గాలి దుమారం తగ్గిపోగానే, లోపల అలజడి ఆరంభమైనది. ఏపార్టీ ప్రభుత్వంలోవున్నా, ప్రజలను కాల్చిపారేయక తప్పదన్నట్లున్నది. దీనికి కారణం?

మరచినానండి; లోహియాపార్టీ ఇంకా అధికారంలోకి ఎక్కడా రాలేదు. వారి సంగతిచూదాం.

—తరువాయి 10వ పేజీలో


## దొంగతనము - అగ్నిప్రమాదముల నుండి



మీ అమూల్యమైన ఆభర ణములు, కాగితములు మున్నగునవి కాపాడు కొనుటకు 30 సంవత్స రముల నుండి ఆంధ్ర దేశమునందు ప్రఖ్యాతి గాంచిన

'లల్లూరాం'

యినుపపెట్టెలు ఉత్తమ మైన సాధనము.

*

సందర్శించండి:-

లల్లూరాం అండ్ కో.,

హెడ్డాఫీసు: 9/236, వెంగళశెట్టివారివీధి, విజయవాడ-1.

బ్రాంచి: 2/156, బ్రాడ్ వే మద్రాసు-1.

నెల్లూరులో యేజంట్లు కావాలి.

# నెల్లూరు పట్టణములో

విమర్శకుడు

## పెటికి నీరం

## జిల్లాలో 13 మంది డాక్టర్లు

## దర్శి, పొదిలి క్షామం

రాష్ట్రప్రభుత్వం క్షామానికి గురయైన ప్రాంతాలలో, మనజిల్లాలోని దర్శి, పొదిలి తాలూకాలనుగూడా గుర్తించి, ...

## శివారెడ్డి సన్మాననిధి

| | |
|---|---|
| గతవారం వరకు | 9939/- |
| శ్రీ ఆర్. వి. బి. కృష్ణారెడ్డి | 116/- |
| శ్రీ వేనాటూరు వీరరాఘవరెడ్డి | 25/- |
| శ్రీ వై. యస్. రెడ్డి | 25/- |
| మొత్తం | 10105/- |

## దాతారు కార్యక్రమం: శ్రీ రాఘవయ్య ప్రకటన

## రాష్ట్రపతి దర్శనం

## రైల్వేమంత్రి జగజీవన్ రాం

## నెల్లూరుకు శ్రీమతి లక్ష్మీబాయమ్మగారి రాక

వచ్చే వారం

### బాబా జవాబు

తమ విలాసాలనుగూర్చి పత్రికలలో వచ్చిన విమర్శలకు పుటపర్తి శ్రీ సత్యసాయిబాబాగారు పంపిన సమాధానం యీ రోజు మాకుచేరింది. దానిని వచ్చేవారం ప్రకటించగలము.

—సం.ప.త్రి.

## అధికారవర్గం



## మాజీ సైనికులకు శ్రీ నరసింహారావుగారి సేవ

### గవర్నరుచే సన్మాన బహూకరణ

కూడూరు న్యాయవాది శ్రీ యస్. వి. నరసింహారావుగారు రక్షణ దాతగా వున్న, ఆశేకరంగాలలో వంఘసేవ చేస్తున్న వ్యక్తి గూడా. వీరు యుద్ధసమయంలో రహ్రి ...

## వడ్లపూడి కేసు

## విటిహారం హత్య

## జూదము కేసులు

## పాలేరుకు 16 లక్షలతో ఆనకట్ట నిర్మాణం

## మరుపూరు కోదండరామ రెడ్డిగారికి సభ్యత్వం

## శ్రీ గోపాలరెడ్డిగారి ఎన్నిక

### చేనుమేసిన కంచెలు!

త్రాగివుండగా ఒక కానిస్టేబులు; ప్రత్తిజూదం ఆడుతుండగా మరొక కానిస్టేబుల్ పట్టుబడ్డారు.

నెల్లూరు సవాయిపేట పోలీస్ స్టేషనుకు చెందిన హెడ్ కానిస్టేబులు బి. వెంకటేశ్వర్లు తప్పత్రాగి రిక్షాలో పోతుండగా 4తేది సాయంకాలం టవున్ సర్కిల్ శ్రీ శ్రీనివాసులు, సవాయిపేట యస్. ఐ. సుబ్బారావుగారలు పట్టుకొని, డాక్టరు వద్దకు పంపి ధృవపరచారట.

గత 22తేది మూలపేటలో త్రాగి, పత్తిజూదం ఆడుతుండిన ఏ కామ్యూల్ అను రిజర్వు కానిస్టేబుల్నుగూడా పై యిరువురు అధికార్లే పట్టుకున్నారు.

పై కానిస్టేబుళ్లిరువురు సస్పెండు చేయబడ్డారట. చేనును మేసే యీ కంచెలకు యీ శిక్ష చాలదు.

## అవి - ఇవి

## నీటిమట్టం

The National Produce Supply [illegible]

Private Ltd.,

NELLORE

* * *

Notice Under Section [illegible] the Companies Act, 19[illegible]

* * *

VOLUNTARY LIQUIDA[illegible]

* * *

It is hereby notified by a resolution passe[illegible] 16-7-58 at the extraord[illegible] general meeting, I, the [illegible] signed have been app[illegible] as the Voluntary Liqui[illegible] of the above named Comp[illegible]

16-7-58 Nellore } —Sayani Se[illegible] Voluntary Liqu[illegible]

Notice Under Section 483 (1) [illegible] Companies Act, 1956,

Resolution for voluntary Wi[illegible]ing up passed in pursuance [illegible] Sub-section (1) of Section [illegible] of Companies Act., 1956.

Take notice that by a S[illegible]cial Resolution at an Ext[illegible]ordinary General Body M[illegible]ting of the members of [illegible] said Company duly conven[illegible] and held at the office in [illegible] town of Nellore on 16-7-[illegible] it is resolved to voluntari[illegible] wind up the Company and th[illegible] Sri Sayani Seshaiah, Sanka[illegible] Agraharam, Nellore is app[illegible]inted liquidator in the matt[illegible] of the voluntary winding [illegible] of the said Company and hi[illegible] remuneration fixed at 1 pe[illegible] cent of the disbursements [illegible] be made by him.

—Pelleti Venkatakrishna Reddy, Managing Director. Nellore, 18-7-58.


## వివాహములకు క్రొత్తచీరలు— —తెప్పించి యున్నాము

1. నైలాన్ యెంబ్రాయిడరీ చీరలు
2. బనారస్ జార్జెట్ చీరలు
3. మైసూరు జార్జెట్ చీరలు
4. కాశ్మీర్ సిల్కు ప్రింటు
5. కాశ్మీర్ సిల్కు యెంబ్రాయిడరీ
6. ఔరంగాబాద్ సిల్కు చీరలు
7. రంగీకాంగ్ ప్రింటెడ్ చీరలు

****** లక్ష్మీ స్టోర్సు ******

(Specialists in Silks)

చిన్నబజారు — నెల్లూరు

